ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5

పార్వతీపురం మన్యం
జిల్లా వార్తలు
మంగళవారం 4 మార్చి 2025

ఓటమి పాలైనా.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా


● పాకలపాటి రఘువర్మ

విశాఖపట్నం, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను ఓటమి పాలైనప్పటికీ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పాకలపాటి రఘువర్మ అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెలువడడానికి కొద్ది నిమిషాలు ముందు ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. తాను ఓటమిని అంగీకరిస్తున్నానని, అయితే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మాత్రం పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని స్పష్టం చేశారు.

- ద్వితీయ ప్రాధాన్య ఓట్లతో శ్రీనివాసులునాయుడు విజయం
- ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపు
- ముగ్గురి మధ్య హోరాహోరీ
- తొలి రౌండ్ నుంచి స్వల్ప మెజారిటీతో కొనసాగిన గాదె
- తాజా విజయంతో మూడోసారి మండలిలోకి...

ఎమ్మెల్సీ గద్దెపై గాదె


గాదె శ్రీనివాసులునాయుడు





ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

విశాఖపట్నం, మార్చి 3 (ఆంధ్రజ్యోతి):

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గాదె శ్రీనివాసులునాయుడు విజయం సాధించారు. ఓట్ల లెక్కింపు తొలి రౌండ్ నుంచి ఉత్కంఠభరితంగా సాగింది. చివరకు ద్వితీయ ప్రాధాన్య ఓట్లతో గాదె తన సమీప ప్రత్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మపై గెలుపొందారు. పది మంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ముగిసేంత వరకు ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ నెలకొంది.

గత నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు జరగ్గా, ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం ఆంధ్ర విశ్వ విద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల (ఈఈఈ భవనం)లో చేపట్టారు. ఆరు జిల్లాల పరిధిలోని 123 బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లను లెక్కించేందుకు 20 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు స్ట్రాంగ్ రూమ్ తెరిచి అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాల్‌కు తీసు కువచ్చారు. బాక్సుల్లోని బ్యాలెట్ పత్రాలను బయటకు తీసి 25 చొప్పున కట్టలు కట్టి డ్రమ్ముల్లో వేశారు. ఈ ప్రక్రియ పూర్తయ్యేసరికి 11 గంటలు అయ్యింది. ఆ తరువాత ఒక్కో టేబుల్‌కు వేయి చొప్పున సర్దుబాటు చేశారు. వీటిని ఏజెంట్ల సమక్షం లో ఆయా టేబుళ్లకు కేటాయించిన సిబ్బంది లెక్కిం చారు. మొత్తం 20,794 ఓట్లు పోల్ కాగా, 20,135 ఓట్లు చెల్లినవిగా, 659 ఓట్లు చెల్లనవిగా గుర్తించారు. మధ్యాహ్నం రెండు గంటల సమయానికి తొలి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు పూర్తయ్యింది. మొదటి ప్రాధాన్య ఓట్లలో గాదె శ్రీనివాసులు నాయుడుకు 7,210, పాకలపాటి రఘువర్మకు 6,845, కోరెడ్ల విజయగౌరికి 5,804 రాగా, మిగిలిన ఏడుగురు అభ్యర్థులకు వందకంటే తక్కువ వచ్చాయి. విజేతను ప్రకటించాలంటే పోలైన ఓట్లలో 50 శాతం కంటే అదనంగా ఒక్క ఓటైనా రావాలి. అంటే చెల్లిన ఓట్లు (మిగతా 8వ పేజీలో..)

అభివృద్ధి పనులు వేగవంతం

● సీతంపేట ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న సీతంపేట ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో

సీతంపేట రూరల్, మార్చి3 (ఆంధ్రజ్యోతి): సీతంపేట ఐటీడీఏ పరిధిలో అన్ని రకాల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇన్‌చార్జి పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం తన చాంబర్‌లో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్‌శాఖ అధికారులతో సమీక్షించారు. రోడ్డు నిర్మా ణాలు, మల్టీపర్పస్ సెంటర్లు , సీసీడీపీ ద్వారా చేపడుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని, నాణ్యత లోపించకూడదని సూచించారు. పూర్త యిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలని అధికా రులకు సూచించారు. వేసవి దృష్ట్యా గిరిజన గ్రామాల్లో తాగునీటి ఇబ్బం దులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్యాంకుల ద్వారా సరఫరా చేసే పద్ధ తికి బదులుగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. చెక్‌డ్యాం నిర్మాణాలకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు.

మ్యుటేషన్ల పరిష్కారంలో జాప్యం తగదు

● పార్వతీపురం ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో అశుతోష్ శ్రీవాత్సవ

పార్వతీపురం రూరల్: మ్యుటేషన్ల పరిష్కారంలో జాప్యం తగదని పార్వతీపురం ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో అశుతోష్ శ్రీవాత్సవ అన్నారు. సోమవారం తాళ్లబురిడి గ్రామంలో ఎఫ్‌పీవో ఎల్ఆర్ (ఫేజ్-2)ను పరిశీలించారు. భూ సవరణలకు సంబంధించి మ్యుటేషన్ కోసం వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో నీటి వనరులు, పోరంబోకు, ప్రైవేటు భూములకు కొలతలు వేసి కచ్చితమైన సరిహద్దులను ఏర్పాటు చేయాలన్నారు. రీసర్వేలో తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. రెవెన్యూ సదస్సులు, గ్రామసభల్లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.

- జలాశయాల్లో తగ్గుతున్న నీటి మట్టాలు
- గతేడాదితో పోలిస్తే పరిస్థితి కాస్త నయం
- కానీ వేసవిలో కష్టం
- ఒడిశాలో వర్షాలు కురవకపోతే.. ఇక అంతే..
- ముందస్తు చర్యలు తీసుకోవడం మేలు
- లేకుంటే సాగు, తాగునీటికి తప్పని ఇబ్బందులు

జలగండం


తోటపల్లి భారీ సాగునీటి ప్రాజెక్టు

● తోటపల్లి భారీ సాగునీటి ప్రాజెక్టు నుంచి రబీ పంటలకు పూర్తి స్థాయిలో నీరందించలేని పరిస్థితి ఉంది. ప్రస్తుతం జలాశయంలో 2.534 టీఎంసీలకు గాను 1.676 టీఎంసీల నీరు ఉంది. తాగునీటికి ఇబ్బందులు లేకపోయినా రబీ పంటలకు మాత్రం సాగునీరు అందించలేని పరిస్థితి. కాగా ఒడిశాలో వర్షం పడితే ప్రాజెక్టు నీటిమట్టం పెరిగే అవకాశం ఉంది. లేకుంటే వేసవి కాలంలో ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టుకు రబీ పంటలకు సాగునీరు అందడం కష్టమే. ఈ ప్రాజెక్టు ద్వారా పాత ఆయకట్టు పరిధిలో 64 వేల ఎకరాలకు నీరు అందించాల్సి ఉన్నా.. ఈ ఏడాది పదివేల ఎకరాలకు మాత్రమే నీరందేలా ఉంది. కాగా కొత్త ఆయకట్టుకు సంబంధించి సుమారు 84 ఎకరా లకు గాను రబీలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరందని పరిస్థితి నెలకొంది. మరోవైపు ఈ ప్రాజెక్టు ద్వారా పార్వతీపురంతో పాటు పాలకొండ, శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలస పట్టణాలకు తాగునీరు సరఫరాకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదు.

పార్వతీపురం, మార్చి3(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు క్రమేణా తగ్గిపోతున్నాయి. గత ఏడాదితో పోల్చుకుంటే ప్రస్తుతం నీటి లభ్యత బాగానే ఉంది. అయితే మరికొద్ది రోజుల్లో వేసవి ఎండలు ముదరనున్న నేపథ్యంలో జల వనరుల పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకపోయి నప్పటికీ వివిధ ప్రాంతాల్లో రబీ పంటలకు సాగునీరు అందడం లేదు. ఎగువ ప్రాంతం ఒడిశాలో వర్షాలు కురిస్తేనే జలాశయాలకు నీరు చేరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వాటిపై దృష్టి సారించాల్సి ఉంది. ముందస్తు చర్యలు తీసుకుని వేసవిలో సాగు, తాగునీటి కొరత లేకుండా చూడాలని జిల్లావాసులు కోరుతున్నారు.

● వెంగళరాయ సాగర్ (వీఆర్ఎస్) ప్రాజెక్టులో 1.683 టీఎంసీలకు గాను 1.376 టీఎంసీల నీరు ఉంది. ప్రస్తుతం రబీ పంటలకు సాగునీరు విడుదల చేయలేదు. తాగునీటి సరఫరాకు కూడా ఎటువంటి ఇబ్బంది లేదు. కాగా ఖరీఫ్‌లో ఈ జలాశయం నుంచి బొబ్బిలి, మక్కువ, సీతానగరం మండలాల పరిధిలో 24,700 ఎకరాలకు (మిగతా 8వ పేజీలో...)


వీఆర్ఎస్ ప్రాజెక్టు

గురుకులాల్లో ప్రవేశాలకు పిలుపు
మహిళలే మహారాణులు 8లో
●మహిళా దినోత్సవ ర్యాలీలో ఏఎస్పీ అంకిత సురాన

అధిక శబ్దంతో వినికిడి సమస్యలు

● డీఎంహెచ్‌వో భాస్కరరావు

పార్వతీపురం, మార్చి3(ఆంధ్రజ్యోతి): పరిమితికి మించి శబ్దాలు వినడం వల్ల వినికిడి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని డీఎంహెచ్‌వో ఎస్. భాస్కరరావు తెలిపారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా డీఈఐసీ (జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రం)లో సోమవారం అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంకేతిక జీవన శైలిలో వినికిడి సామర్థ్యానికి అవరోధం లేకుండా జాగ్రత్త పడాల న్నారు. ఒక స్థాయికి మించిన శబ్దాలు తరుచుగా వినడం వల్ల చెవిలో వినికిడి వ్యవస్థ దెబ్బతింటుందని తెలిపారు. 60 డెసిబిల్స్‌కు మించిన శబ్దం చెరువులకు హాని కలిగిస్తుందని, ముఖ్యంగా చిన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇయర్‌ఫోన్స్ వాడకం తగ్గించాలని, ఎప్పటికప్పుడు చెవి తనిఖీలు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం అధికారులు రఘుకుమార్, జగన్మోహన్‌రావు, వైద్యాధికారి లలిత, ఫిజియోథెరపిస్ట్ లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

పర్యాటక అభివృద్ధికి పెట్టుబడిదారులను స్వాగతిస్తాం

● కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, మార్చి 3(ఆంధ్రజ్యోతి): జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ముందుకొచ్చే పెట్టుబడిదారులను స్వాగతిస్తామని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో రిసార్ట్స్, బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, లోటస్ గార్డెన్ వంటి వాటిని ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపే వారికి కావాల్సిన అన్ని మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. ముందుగా పెట్టుబడిదారులు పర్యాటక శాఖతో ఒప్పందం చేసుకుని తమకు నివేదిక అందించాలన్నారు. పర్యాటకాభివృద్ధికి కావాల్సిన ప్రభుత్వ స్థలాన్ని సమకూరుస్తామని హామీ ఇచ్చారు. తోటపల్లి, వెంగళరాయసాగర్, పెద్దగెడ్డ వంటి రిజర్వాయర్ల వద్ద బోటింగ్, వాటర్ స్పోర్ట్స్ వంటివి ఏర్పాటు చేయొచ్చన్నారు. పార్వతీపురం, సాలూరు, పాచిపెంట ప్రాంతాలకు ఇవి దగ్గరగా ఉంటాయని, సెలవు రోజుల్లో పర్యాటకులు ఎక్కువగా వచ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు. తోటపల్లి వద్ద ఉన్న ఐటీడీఏ పార్క్‌ను అభివృద్ధి చేయాలని సూచిం చారు. అడలి వ్యూపాయింట్ వద్ద రక్షణ గోడలు, రహదారి పనులు, రెండు గదుల నిర్మాణాలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అరకు, సాలూరు, పార్వతీపురం మీదుగా మందస వరకు ఉన్న సర్క్యూట్ టూరిజానికి త్వరగా ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. జగతిపల్లి రిసార్ట్స్ వద్ద పెండింగ్ పనులపై దృష్టిసారించాలన్నారు.

మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

జిల్లాలో ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రేరణ సఖి కింద ప్రభుత్వ శాఖల్లో ఉన్నత పదవులు అధిరోహించిన మహిళలు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, క్రీడలు, వ్యవసాయంలో రాణిం చిన మహిళలు, సంగీత కళాకారులు, పారిశుధ్యం, ఆశ, వైద్య రంగంలో విశేష సేవలు అందించిన వారిని గుర్తించాలన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధిపొంది ఆర్థికంగా ఎదిగిన మహిళలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. మహిళలు తయారు చేసే అన్ని రకాల ఉత్పత్తులు, తినుబండారాలతో స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నెల 5న హెల్దీ ఉమెన్, హ్యాపీ ఉమెన్ పేరిట యోగా, ధ్యానం వంటి కార్య క్రమాలు చేపట్టాలని తెలిపారు. మండలస్థాయి విజేతలకు ఈ నెల 6న, జిల్లా స్థాయిలో 7న అవార్డులు ప్రదానం చేయాలన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

వేసవి నేపథ్యంలో జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అధికారులకు ఆదేశించారు. జూన్ నెలాఖరు వరకు ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచిచారు. ఒక వేళ ఎక్కడైనా సమస్య తలెత్తితే ఎంపీడీవో, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. బోర్లు ఏర్పాటు, మరమ్మతులకు 15వ ఆర్థిక సంఘం, ఐటీడీఏ, జడ్పీ నిధులను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ పనులన్నీ 15 రోజుల్లో పూర్తి కావాలన్నారు. ప్రతి గ్రామంలో నీటి, పారి శుధ్య కమిటీల ఆధ్వర్యంలో నీటి పరీక్షలు చేసి.. సురక్షిత నీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. పీఎం సూర్య ఘర్‌పై విస్తృత ప్రచారం చేయాలని, గృహ నిర్మాణాలు మరింత వేగవంతం కావాలని ఆదేశిచారు. జిల్లాలో 94 సెల్ టవర్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, ఈ మేరకు టవర్‌లేని ప్రాంతా లను గుర్తించి గురువారం నాటికి నివేదికలు అందించాలని ఆదేశించారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

● తొలిరోజు 404 మంది విద్యార్థులు గైర్హాజరు

బెలగాం, మార్చి 3(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా 34 కేంద్రాల్లో సోమవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. జనరల్ విభాగంలో 5431 మంది, ఒకేషనల్ విభాగంలో 5,962 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొత్తంగా తొలిరోజు 404 మంది గైర్హాజరయ్యారు. ఉదయం 8.30 గంటల నుంచి పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించారు. అధికారులు ఒక్క నిమిషం నిబంధన అమలు చేశారు. సెల్‌ఫోన్ సహా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించలేదు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండగా.. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించాయి. కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. కాగా పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఇంటర్ జిల్లా విద్యాశాఖాధికారి మంజులవీణ పరిశీలించారు. నిబంధల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.

విద్యార్థినికి అస్వస్థత

కొమరాడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రంలో ఓ విద్యార్థిని అస్వస్థతకు గురైంది. పరీక్ష రాస్తుండగా కేజీబీవీ పాఠశాలకు చెందిన ఎం.శిరీషకు వాంతులయ్యాయి. దీంతో సిబ్బంది ఆమెను ఆటోలో కొమరాడ పీహెచ్‌సీకి తరలించారు. వైద్యుడు అరుణ్‌కుమార్ చికిత్స అందించి తిరిగి పరీక్ష కేంద్రానికి పంపించారు. శిరీష యథావిధిగా పరీక్ష రాసినట్లు అధికారులు తెలిపారు.


పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇంటర్ జిల్లా విద్యాశాఖాధికారి మంజుల వీణ

ఐదు రోజుల్లో కేఎస్ఎస్ పూర్తి చేయండి

● వైసీపీ ఐదేళ్ల పాలనలో విధ్వంసం.. అరాచకం
● టీడీపీ సీనియర్ నాయకుడు అశోక్ గజపతిరాజు

విజయనగరం రూరల్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి):కుటుంబ సాధికారిత సభ్యుల ప్రక్రియను(కేఎస్ఎస్) పార్టీ వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశాలిచ్చిందని, అయితే దీనిని ఐదు రోజుల్లోనే పూర్తి చేయాలని టీడీపీ సీనియర్ నాయకుడు అశోక్ గజపతిరాజు కోరారు. వైసీపీ ఐదేళ్ల పాలన విధ్వంసం, అరాచకంతో సాగిందని, ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదని చెప్పారు. సోమవారం విజయనగరం టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు టీడీపీ నాయకులు, కార్యకర్తలను వేధించిందని ఆరోపించారు. తనతో సహా పార్టీ నాయకులు, కార్యకర్తలకు వైసీపీ హయాంలో కష్టాలు, కన్నీళ్లు ఎదురయ్యాయని తెలిపారు. రామతీర్థంలో జరిగిన సంఘటన విధ్వంసానికి ఉదాహరణ అని పేర్కొన్నారు. దీనిపై ప్రశ్నించిన ఎంతో మంది టీడీపీతోపాటు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలను వైసీపీ విడిచిపెట్టలేదని ఆరోపించారు. వైసీపీ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అరాచకం రాజ్యమేలిందని తెలిపారు. అప్పట్లో ఎన్ని కల్లో పోటీ చేయకుండా అడ్డుకున్నారన్నారు. విజయనగరం కార్పొరేషన్‌లోని 50 డివిజన్లు, మండలంలోని 23 పంచాయతీల్లో అభ్యర్థులు నిలబడి, ధైర్యంగా నామినేషన్ వేసి, ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారని గుర్తుచేశారు. ఇందుకు ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు, వారి వెనుక ఉండి ప్రచారం నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల స్ఫూర్తిమరువలేనిదన్నారు.కార్యక్రమంలో టీడీపీనాయకులు ఐవీపీ రాజు, ప్రసాదుల ప్రసాద్, బొద్దల నర్సింగరావు, ఆల్తి బంగారుబాబు, పోలినాయుడు, అనురాధబేగం, కర్రోతు నర్సింగరావు, కంది మురళీనాయుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అశోక్ గజపతిరాజు

నేడు ఆంజనేయస్వామి తీర్థం

వేపాడ మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాటూరు శివారు గాడి వారి కళ్లాల వద్ద ఆంజనేయస్వామి తీర్థమహోత్సవం మంగళవారం నిర్వహించనున్నట్లు సర్పంచ్ కొట్యాడ రామలక్ష్మి, గ్రామ పెద్దలు గాడి వీర్రాజు, ద్వారపూడి కళ్యాణం, వెంకటరమణ, కొట్యాడ రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ, సాయంత్రం ఎడ్ల బండ్ల పోటీలు, బుర్రకథ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

లింగ నిర్ధారణపై ప్రకటనలు చేస్తే చర్యలు

విజయనగరం రింగురోడ్డు, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): లింగ నిర్ధారణపై వాణిజ్య ప్రకటనలుచేసినా, గోడపత్రికలు విడుదల చేసినా, హోర్డింగులు ఏర్పాటుచేసినా చట్ట రీత్యా చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో జీవరాణి సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. కలెక్టరు బీఆర్‌అంబేడ్కర్ ఆదేశానుసారం పీసీపీఎన్‌డీటీ యాక్టును పటిష్టంగా అమలు చేయడంతో పాటు తప్పనిసరిగా, జిల్లా అప్రోప్రియేట్ అథారిటీలో నమోదైన ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు, చట్టంలో సూచనలు, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని తెలిపారు.

ధ్రువీకరణ పత్రాలు అందజేయండి

సంతకవిటి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): హౌసింగ్ లబ్ధిదారులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పొజిషన్ సర్టిఫికెట్లు త్వరితగతిన అందించాలని తహసీల్దార్ బి.సత్యం కోరారు. సోమవారం సంతకవిటి ఎంపీడీవో కార్యాలయంలో వీఆర్‌వోలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో డీటీ మధు, ఆర్ఐ కృపారావు పాల్గొన్నారు.

మహారాజా కళాశాల వ్యవస్థాపక దినోత్సవం

విజయనగరం రింగురోడ్డు, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): విజయనగరంలో మహారాజా స్వయం ప్రతిపత్తి కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2021-24 డిగ్రీ విద్యా సంవత్సరానికి గానూ కళాశాల టాపర్‌గా నిలిచిన జి.కళ్యాణికి బంగారుపతకంతో 60 మందికి మెరిట్ స్కాలర్‌షిప్ అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం రిటైర్డు ప్రొఫెసర్ పి.రామకృష్ణారావు,మాన్సాస్ సంస్థల కరస్పాడెంట్‌ట్ కేవీఎల్ రాజు,మహారాజా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సాంబశివరావు, పూర్వప్రధానాచార్యులు డీఆర్‌కే రాజు, సన్యాసిరాజు, పీజీవీఎల్ఎన్ రావు, విద్యార్థి విభాగం కన్వీనరు సన్యాసిరావు, ఎన్ఎస్ఎస్ డీపీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బోరు తొలగించాలి

జామి,మార్చి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతాడలో ఓ వైసీపీ నాయకుడు సీసీరోడ్డు ధ్వంసం చేసి బోరు ఏర్పాటు చేయడంపై అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. సీసీ రోడ్డు మధ్యలో వేయడం వల్ల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి బోరు తొలగించాలని వారంతా కోరారు.

అబాకస్ పోటీలకు రాజాం విద్యార్థి ఎంపిక

రాజాం/రూరల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి):రాజాంకు చెందిన ఐదో తరగతి విద్యార్థి హనుమంతు జయాన్ జాతీయస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికయ్యాడు. హైదరాబాద్‌కు చెందిన విశ్వం ఎడ్యూటెక్ సంస్థ మూడు దశల్లో నిర్వహించిన అబాకస్ వేదిక్ మాథ్స్ కాంపిటేషన్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. అలాగే సీనియర్ విజువలైజింగ్ కేటగిరిలో ద్వితీయస్థానంలో నిలిచి రైజింగ్ స్టార్ అవార్డు దక్కించుకున్నాడు. జయాన్ తండ్రి ఉపేంద్రరావు రాజాం రూరల్ సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు జయాన్‌కు రాజాం టౌన్ సీఐ అశోక్‌కుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది అభినందించారు.

అంతర కళాశాల పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులు

నెల్లిమర్ల, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడులోని ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఏఎస్ఆర్ హోమియో వైద్య కళాశాలలో జరిగిన అంతర కళాశాల క్రీడా పోటీల్లో మిమ్స్ హోమియో వైద్య విద్యార్థులు ఓవరాల్ చాంపియన్ సాధించారని పీఈటీ కళా వెంకటరావు తెలిపారు. పురుగుల జట్టు క్రికెట్, టేబుల్ టెన్నిస్, డిస్కస్ త్రో, షాట్‌పుట్‌లో బంగారు పతకాలు సాధించగా మహిళాజట్టు వాలీబాల్, త్రోబాల్, బ్యాడ్మింటన్, 100,200, 400 మీటర్ల రిలే పరుగు పందెంలో పతకాలు సాధించారని చెప్పారు. ఈమేరకు క్రీడాకారులను మిమ్స్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణరాజు, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ప్రవీణ్‌వర్మ, డీన్ డాక్టర్ లక్ష్మీకుమార్, అధ్యాపకులు అభినందించారు.

వ్యాధులు విజృంభించకుండా చర్యలు: కలెక్టర్

విజయనగరం కలెక్టరేట్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): వ్యాధులు విజృంభించకుండా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను కలెక్టరు అంబేడ్కర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వైద్యులతో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, అతిసారం, వడదెబ్బ తదితర వ్యాధులపై సమీక్షించారు. ఏఎన్ఎంను ఇతర విధులనుంచి తప్పించి, వైద్యాధికారులు ఆధీనంలో పనిచేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. వేసవిలో వడదెబ్బకు గురికాకుండా అవగాహన కార్యక్రమాలు, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు.సమావేశంలోని డీఎంహెచ్‌వో జీవనరాణి పాల్గొన్నారు.

8న ఎన్ఏటీఎస్ శిక్షణ ప్రారంభం

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల ఎనిమిదో తేదీన నిర్వహించే మహిళా దినోత్సవానికి ఏర్పాట్లుచేయాలని కలెక్టరు బీఆర్ అంబేడ్కర్ ఆదేశించారు. ఈ రోజున వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా పెద్ద ఎత్తున మహిళలకు లబ్ధి చేకూర్చే పథకాలను పంపిణీచేయాలని సూచించారు. మహిళా దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో సమీక్షించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నాలుగు వేల మంది మహిళలతో రాజీవ్ స్టేడియంలో మహిళాదినోత్సవం నిర్వహించాలని ఆదేశించారు. ఎంపిక చేసిన వెయ్యి మందికి ఎన్ఏటీఎస్ శిక్షణ ఎనిమిదో తేదీన ప్రారంభించాలని చెప్పారు. డీఆర్‌డీఏ ద్వారా సుమారు రూ 121 కోట్లు, మెప్మా ద్వారా రూ.20 కోట్లు విలువైన బ్యాంకు లింకేజిని అందజేయాలని చెప్పారు.మెప్మా ద్వారా 100 జీవనోపాధి యూనిట్ల పంపిణీకి, వివిధ రంగాల్లో ప్రసిద్ధి చెందిన నలుగురు మహిళలను సన్మానించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. 50 ఎంఎస్ఎంఈ యూనిట్లను గ్రౌండింగ్ చేయనున్నట్లు చెప్పారు. విశ్వకర్మ పథకం కింద 97 యూనిట్లను, 150 మంది నైపుణ్య శిక్షణా కార్యక్రమాన్ని, స్టాండప్ ఇండియా కింద 50 మందికి, ముద్ర కింద 150 మందికి రుణాలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కళ్యాణ చక్రవర్తి, మెప్మా పీడీ సత్తిరాజు పాల్గొన్నారు.

ఆయకట్టుకు నీరందించండి

● నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి


అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లోకం మాధవి

నెల్లిమర్ల, మార్చి 3(ఆంధ్రజ్యోతి):తోటపల్లి నుంచి నియోజకవర్గంలోని ఆయకట్టుకు నీరందించడానికి చర్యలు తీసుకోవాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి కోరారు. ఈమేరకు సోమవారం లోకం మాధవి అసెంబ్లీలో నీటిపారుదల సమస్యలపై మాట్లాడారు. సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజీ నుంచి టెలండ్ ప్రాంతానికి 2020 నుంచి నీటి సరఫరా నిలిచిపోవడంతో 13,256 ఎకరాల ఆయకట్టు ప్రభావితమవుతోందని తెలిపారు. నియోజకవర్గంలో వర్షపాతం తక్కువగా ఉండడం వల్ల సాగునీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. గరివిడి మండలంలోని దేవాడ వద్ద ఉన్న కాలువకు సమస్య ఏర్పడిందని, ప్రస్తుతం 96.52 కిలోమీటర్ల దూరంలో 300 కూసెక్కుల నీరు విడుదల కావాల్సిఉన్నా, కేవలం 50 క్యూసెక్కులే అందుతోందని తెలిపారు. దీంతో టెలండ్ ప్రాంతంలోని 81 గ్రామాల్లో 28 వేల ఎకరాల ఆయకట్టుకు నీటి కొరత ఏర్పడిందని పేర్కొన్నారు. ఆయకట్టుకు నీరందించేందుకు కాలువ మరమ్మతులు, మైనింగ్ నియంత్రణ, సరిపడా నీటి విడుదలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కొళాయిలు ఏర్పాటుచేయండి

● శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి


మాట్లాడుతున్న కోళ్ల లలితకుమారి

శృంగవరపుకోట, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఇంటింటా కొళాయిల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కోరారు. సోమవారంశాసనసభలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 334 ఆవాశాలు ఉన్నాయని తెలిపారు.ఆ ఆవాశాలకు పూర్తి స్థాయిలో కొళాయిలను ఏర్పాటు చేయాలని,మహిళలకు తాగునీటి కష్టాలు తీర్చాలని కోరారు.

అన్ని వసతుల కల్పనకు చర్యలు

● జిల్లా సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ రామారావు


భవిత కేంద్రం పరిశీలిస్తున్న రామారావు

గజపతినగరం, మార్చి3 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ రామారావు కోరారు. సోమవారం మండలంలోని మరుపల్లిలో కేజీబీవీ, ఏపీ మోడల్ పాఠశాలను తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కోట్ల రూపా యలు ఖర్చు చేస్తోందని తెలిపారు. జడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులకు ఓ ప్రైవేటు విద్యాసంస్థ సమకూర్చిన ప్యాంక్‌లు,పెన్నులు అందజేశారు. అనంతరం మండలవనరుల కేంద్రంలో సీఆర్‌ఎంటీ, భవిత ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేసి సమగ్రశిక్ష ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఎస్.విమలమ్మ, చక్రధర్ పాల్గొన్నారు.

ఇబ్బంది లేకుండా నిర్మాణాలకు అనుమతి

● టౌన్ ప్లానింగ్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ నాయుడు



మాట్లాడుతున్న నాయుడు

విజయనగరం రింగురోడ్డు, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకునే యాజమానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా అనుమతి పొందేలా చేయడమే లక్ష్యమని టౌన్ ప్లానింగు రీజనల్ డిప్యూటీ డైరెక్టరు పి.నాయుడు తెలిపారు. సోమవారం విజయనగరం నగర పాలకసంస్థ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా మునిసిపల్ టౌన్ ప్లానింగు అధికారులు, కార్యదర్శులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లకు జీఓలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన నిర్మాణ అనుమతులు ప్రజలకు, భవన యాజమానులకు సులభంగా అందించేందుకు ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య, ఏసీపీలు ఐవీ రమణమూర్తి, ఎన్.హరిబాబు, ఏడీ శ్రావణి, ఏపీఓ ఎం.వాణి, నగరపాలక సంస్థ, మునిసిపల్ టౌన్ ప్లానింగు అధికారులు, కార్యదర్శులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

సాంకేతికతపై అవగాహన పెంచుకోండి

విజయనగరం రూరల్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): మారుతున్న సాంకేతికతపై అధ్యాపకులు, విద్యార్థులు చర్చించడంతోపాటు అవగాహన పెంచుకోవాలని ఇండియన్ రైల్వే రిటైర్డు చీఫ్ ఇంజనీరు డాక్టరు సాయిబాబా తెలిపారు. సోమవారం స్థానిక జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయంలో ప్రతిష్టా2కె25 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక రంగంలో అనూహ్యమార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు.కార్యక్రమంలో ప్రొఫెసర్ పి.ఉదయ్‌భాస్కర్, జేఎన్‌టీయూ జీవీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు, డాక్టరు జి.అప్పలనాయుడు, సీహెచ్ గిరిధర్‌కుమార్, కేవీ సతీష్, అనూష పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'కనక పుష్యరాగం'


కనక పుష్యరాగం నాటికలో ఓ దృశ్యం

విజయనగరం బాబామెట్ట, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): విజయనగరంలోని గురజాడ కళాభారతిలో అక్కినేని సాంస్కృతిక సమాజం రజతోత్సవాన్ని పురస్కరించుకుని శతజయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సోమవారం ప్రదర్శించిన కనకపుష్యరాగం సాంఘిక నాటిక ఆకట్టుకుంది. త్యాగం కన్నా గొప్పది ఏమీ లేదన్న ఇతివృత్తంతో నాటికను ప్రదర్శించారు.

బిల్లులు చెల్లించి ఆదుకోవాలి

జామి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని, తక్షణమే ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ఆదుకోవాలని వెలమకార్పొరేషన్ రాష్ట్రడైరెక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి ఒక ప్రకటనలో కోరారు. అప్పట్లో జరిగిన పనులకు వైసీపీ ప్రభుత్వం బిల్లులు నిలిపివేసిందని తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు: సీఐ

విజయనగరంక్రైం,మార్చి 3(ఆంధ్రజ్యోతి):మోటారు వాహనచట్టం, ట్రాఫిక్‌నిబంధనలు ఉల్లంఘించే వాహనచోదకులపై చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ సూర్యనారాయణ హెచ్చరించారు.సోమవారం విజయనగరంకోట, అంబేడ్కర్‌జంక్షన్, మయూరికూడలిలో నిబంధనలు ఉల్లంఘించిన చోదకులపై కేసులు నమోదు చేశారు.

9 నుంచి పోలిపల్లి పైడితల్లి జాతర

రాజాం రూరల్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి):రాజాంలోని పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 99వ జాతర మహోత్సవాల ఈనెల తొమ్మిదో తేదీ నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈఓ బీవీ మాధవరావు, ఎస్వీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు సలాది తులసీదాస్ తెలిపారు. సోమవారం రాజాంలో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. క్యూలైన్లు, ప్రత్యేక దర్శనాలు, వీఐపీల కోసం చేయనున్న ఏర్పాట్లు తదితర అంశాలపై సీఐ అశోక్, దేవస్థానం ఈఓ, తులసీదాస్ తదితరులతో చర్చించారు. భక్తుల కోసం తాగునీటి ఏర్పాట్లు చేయనున్నట్లు కమిషనర్ రామ అప్పలనాయుడు తెలిపారు. బొబ్బిలి జంక్షన్ నుంచి అమ్మవారి దేవస్థానం వరకూ వ్యర్థాలు,చెత్తనిల్వలు పేరుకుపోకుండా శానిటరీ అధికారి ప్రసాదరావు సారథ్యంలో సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటారని వివరిం చారు. సమావేశంలో వంశ పారంపర్య ధర్మకర్త దుర్గాప్రసాద్, వాకచర్ల రాజా, పైడిరాజు, ఫైర్ ఆఫీసర్ జనార్దనరావు, కమిటీ సభ్యులు పొట్నూరు లక్ష్మణరావు పాల్గొన్నారు.

రాజాంలో సీతారామ కల్యాణం


సీతారామ కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

రాజాం రూరల్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శాస్త్రసమాజం పీఠం 13వ వార్షికోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఉమాపతిశేషు గురుస్వామి సారథ్యంలో రాజు స్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, సీతారామ కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్పస్వామి భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కనక మహాలక్ష్మి అమ్మవారికి పూజలు


కనక మహాలక్ష్మి అమ్మవారికి అలంకరించిన దృశ్యం

చీపురుపల్లి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): చీపురుపల్లిలోని కనక మహాలక్ష్మి అమ్మ వారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. జాతరలో రెండో రోజు సోమవారం పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు ప్రత్యేకంగా కుంకుమ పూజలు చేశారు. ఆర్డీవో జీవీ సత్యవాణి అమ్మవారిని దర్శించుకున్నారు. కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, ఈఓ బి.శ్రీనివాస్‌లు ఆర్డీఓకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. ఆలయ అర్చకులు ఆరవిల్లి రవి, భవాని ప్రసాద్, మణికంఠ పాల్గొన్నారు. ఆలయం వద్ద నిర్వహించిన రాష్ట్ర స్థాయి డ్యాన్స్ పోటీల్లో విశాఖపట్నం, హైదరాబాద్, హైదరాబాద్ బృందాలు విజేతలుగా నిలిచాయి. ఆలయం వద్ద శివ శంకర బృందం ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది.

టీబీపై అప్రమత్తంగా ఉండాలి

రాజాం, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): టీబీ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొగిరి పీహెచ్‌సీ వైద్యురాలు జి.భార్గవి తెలిపారు. సోమవారం పొగిరిలో జాతీయ క్షయవ్యాధి నిర్మూలను దినోత్సవం పురస్కరించుకుని క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీబీ వ్యాధి నిర్మూలకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో వివరించారు.


క్షయవ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న భార్గవి

చీపురుపల్లిలో లైన్‌మన్ దుర్మరణం


సత్యం (ఫైల్)

చీపురుపల్లి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): చీపురుపల్లిలోని ఆంజనేయపురంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యుత్ లైన్‌మన్ కర్నపు సత్యం(43) దుర్మరణం పాలయ్యాడు. కనకమకమహాలక్ష్మి అమ్మవారి జాతర పురస్కరించుకుని విధి నిర్వహణకు సోమవారం ఆంజనేయపురం ద్విచ క్రవాహనంపై వెళ్తున్నాడు. చీపురుపల్లి నుంచి గరివిడి వైపు వెళ్తుండగా ఇక్కడి టీడీపీ కార్యాలయం వద్ద పాల వ్యాన్ ఢీకొనడంతో సత్యం తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. సత్యానికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

క్రమశిక్షణతో విధులు నిర్వహించండి: ఎస్పీ


డి అడిక్షన్ సెంటర్‌లో వైద్యులతో మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్

విజయనగరం క్రైం, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ప్రజలు, పోలీసుశాఖపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నీతి, నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఎస్పీ వకుల్ జిందాల్ కోరారు. అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తిచేసుకుని జిల్లాకు కేటాయించిన ప్రొబెషనరీ ఎస్ఐలు బి.సాయిరామ్ పడాల్, పి.నాని, కె.సాయిరామ్, కె.దుర్గాప్రసాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి నడవడికతో పోలీసుశాఖ ప్రతిష్టను మరింత పెంచాలన్నారు.

డి అడిక్షన్ సెంటర్ పరిశీలన

మద్యం, గంజాయికి అలవాటు పడిన యువతను వాటినుంచి దూరం చేసి వారిని సన్మార్గంలో నడిపేందుకు పోలీసుశాఖ కృతనిశ్చయంతో పనిచేస్తోందని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.సోమవారం విజయనగరంలోని బాబామెట్టలో ఎన్‌జీఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిఅడిక్షన్‌సెంటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఅడిక్షన్‌సెంటర్లో చేర్చిన మద్యం,డ్రగ్స్, గంజాయికి అలవాటు పడిన వ్యక్తులకు ఎటువంటి చికిత్స అందిస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఔట్‌పోస్టును సందర్శించి సిబ్బంది పని తీరు ను పరిశీలించారు.ఆయన వెంట డీఎస్పీ శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరిడెం టెంట్లు శివశ్రీధర్, రమణి, పీవోకాశీప్రసాద్, సైక్రియాటిస్టు హేమంత్ మాధవ్, జి.బిందు, సీఐలు లీలారావు, ఆర్‌వీఆర్‌కే చౌదరి, సూరినాయుడు ఉన్నారు.

చంపావతిలో చెత్తను తొలగించండి


సెక్రటరీకి వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ రాంబాబు

మెంటాడ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి):చంపావతినదిలో చెత్త తొలగించాలని మెంటాడ గ్రామస్థులు కోరారు. ఈమేరకు సోమవారం సర్పంచ్ రాంబాబుతో కలిసి ఆందోళనకు దిగారు. అనంతరం సెక్రటరీ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంపావతి నదికి ఆనుకొని ఉన్న పిట్టాడ, ఆంద్ర, జగన్నాథపురం, ఆగూరు, మెంటాడల్లో సేకరించిన చెత్తను అధికారులు చంపావతి నదిలోకి తరలిస్తుండడంతో తాగునీరు కలుషితమవుతోందని తెలిపారు.మెంటాడలో సేకరించిన చెత్తను గ్రామసమీపంలోని చాకలవీధి వద్ద నది ఒడ్డున వేస్తున్నారని చెప్పారు. మూగజీవాలు కళేబరాలు,వ్యర్థాలు అక్కడే వేస్తున్నట్లు తెలిపారు. చెత్తకు నిప్పుపెట్టడంతో పొగతో అవస్థలుపడుతున్నామని చెప్పారు.కార్యక్రమంలో వైస్ సర్పంచ్ లిగేంశ్వరరావు, మాజీ సర్పంచ్ పాండ్రంకి సన్యాసిరావు, పి.సత్యనారాయణ, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెంలో భూములను పరిరక్షించాలి

కొత్తవలస, మార్చి 3 (ఆంధ్రజ్యోతి):మండలంలోని చింతలపాలెంలో ప్రభుత్వభూములను పరిరక్షించాలని మాజీ సర్పంచ్ భీష్మ కోరారు.ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాయలయంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కిషోర్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతలపాలెం రెవెన్యూలోని సర్వేనెంబర్లులోని 102, 13, 111లతో పాటు వివిద సర్వేనెంబర్లలో భూములు ప్రభుత్వ, కొండ పోరంబోకు, గెడ్డలుగా పాత రెవెన్యూ రికార్డుల్లో నమోదయ్యాయని, ఆ భూములను గ్రామానికి చెందిన కొంత మంది పెద్దలుగా చలామణీ అవుతున్న వారు కబ్జా చేస్తున్నారని తెలిపారు. పాత రెవెన్యూ రికార్డులను పరిశీలించి, డిజిటల్ సర్వే ద్వారా కబ్జాకు గురైన భూములను రెవెన్యూ శాఖ పరిరక్షించాలని కోరారు.

వెండి కిరీటాలు బహూకరణ


విగ్రహాలకు వెండి కిరీటాలను అలంకరించిన దృశ్యం

జామి,మార్చి 3 (ఆంధ్రజ్యోతి): జామి అంబేడ్కర్ నగర్‌లోని సీతారామలక్ష్మణసహీత ఆంజనేయస్వామి ఆలయానికి కిరిటీలు బహూకరించారు.ఈమేరకు రెండో వార్షికోత్సవం పురస్కరించుకుని అమెరికాలో ఉంటున్న ఆ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐలు రొబ్బి స్వాతి, చందన్ దంపతులు రూ. రెండు లక్షలు విలువజేసే వెండి కిరీటాలను ఆలయ ప్రతినిధులకు అందజేశారు. ప్ర త్యేక పూజలు నిర్వహించి సీతారామ లక్ష్మణ, ఆంజనేయస్వాములకు అలంకరించారు.

కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

నెల్లిమర్ల, మార్చి 3(ఆంధ్రజ్యోతి): కార్మికులు ఇదే స్ఫూర్తిని కొనసాగించి సమస్యలు ఎదురైతే భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని జ్యూట్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కిల్లంపల్లి రామారావు కోరారు. కార్మికుల శాంతియుతం పోరాటం వల్ల లాకౌట్ ఎత్తివేయడంతో మిల్లు తిరుగుతోందని చెప్పారు.ఈమేరకు సోమవారం నెల్లిమర్లలో మిల్లు తిప్పడానికి యాజమాన్యం నోటీసు జారీచేసి నిర్వహణ పనులు ప్రారంభించడంతో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కార్మికులు శాంతియుత పోరాటం ఫలితంగా మిల్లు తిరుగుతోందని, తొమ్మిది నెలలుగా యాజమాన్యం అక్రమ లాకౌట్ చేసి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసినా శాంతియుత పోరాటం చేసినట్లు తెలిపారు.

జలగండం

(5వ పేజీ తరువాయి)


పెద్దగెడ్డ జలాశయం

సాగునీరు అందుతుంది. జైకా నిధులతో చేపడుతున్న ఆధునికీకరణ పనులు పూర్తయితే రబీ పంటలకు కూడా నీరందిస్తామని అధికారులు చెబుతున్నారు.

● పాచిపెంటలోని పెద్దగెడ్డ జలాశయంలో ప్రస్తుతం 213.8 మీటర్లకు గాను 210.2 మీటర్ల మేర నీరు ఉంది. ఖరీఫ్‌లో ఈ ప్రాజెక్టు ద్వారా సాలూరు, పాచిపెంట, రామభద్రపురం మండలాల్లో 33 గ్రామాల్లో 12 వేల ఎకరాలకు ఖరీఫ్‌లో సాగునీరు అందుతుంది. అయితే రబీ పంటలకు మాత్రం చుక్కనీరందడం లేదు. కాగా తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేదు. ప్రజాప్రతినిధుల ఆదేశాల మేరకు అనధికారికంగా అప్పుడప్పుడు రబీలో పంటకు కొంతమేర నీటిని విడిచిపెడుతున్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలో రెండు పంటల సాగుకు అవకాశం ఉండడం లేదు. జైకా నిధులతో ఆధునికీకరణ పనులు పూర్తయితే సాగునీటి కష్టాలు తీరనున్నాయి.

ఎమ్మెల్సీ గద్దెపై గాదె

(ఐదో పేజీ తరువాయి)

20,1345లో 10,067 ప్లస్ ఒకటి... 10,068 ఓట్లను సాధించాలి. అయితే, మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి పోటీలో ఉన్న అభ్యర్థులెవరూ మ్యాజిక్ ఫిగర్ దక్కించుకోకపోవడంతో రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపు అనివార్యమైంది.

రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపుతో విజయం..

మధ్యాహ్నం భోజన విరామం తరువాత రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపు ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. మొదట తక్కువ ఓట్లు లభించిన అభ్యర్థుల రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కిస్తూ ఎలిమినేషన్ ప్రక్రియను చేపట్టారు. రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో రెండో రౌండ్‌లో పెదపెంకి శివ ప్రసాద్, మూడో రౌండ్‌లో ఎస్ఎస్ పద్మావతి, నాలుగు రౌండ్‌లో రాధాకృష్ణ, ఐదో రౌండ్‌లో సత్యనారాయణ, ఆరో రౌండ్‌లో శ్రీనివాసరావు, ఏడో రౌండ్‌లో దుర్గా ప్రసాద్, ఎనిమిదో రౌండ్‌లో సూర్యప్రకాష్‌ను ఎలిమినేట్ చేశారు. ఎనిమిది రౌండ్లు పూర్తయ్యేసరికి గాదె శ్రీనివాసులు నాయుడుకు 7,248 ఓట్లు, పాకలపాటి రఘువర్మకు 6,881 ఓట్లు, కోరెడ్ల విజయగౌరికి 5,872 ఓట్లు లభించాయి. అప్పటికి కూడా ఎవరూ మ్యాజిక్ ఫిగర్‌కు చేరుకోకపోవడంతో మూడో స్థానంలో నిలిచిన కోరెడ్ల విజయగౌరికి లభించిన ఓట్లలో ద్వితీయ ప్రాధాన్య ఓట్లను లెక్కించారు. ఆమె ఎలిమినేషన్ తరువాత గాదె శ్రీనివాసులునాయుడు 9,237 ఓట్లు, వర్మకు 8,527 ఓట్లతో ఉన్నారు. ఈ క్రమంలో మ్యాజిక్ ఫిగర్ చేరుకోవడానికి మొదటి స్థానంలో నిలిచిన శ్రీనివాసులునాయుడుకు 831 ఓట్లు అవసరమయ్యాయి. ఆ సమయంలో రఘువర్మ కౌంటింగ్ సెంటర్ నుంచి బయటకు వెళ్లిపోయారు. అనంతరం శ్రీనివాసులునాయుడు విజయానికి అవసరమైన 831 ఓట్ల కోసం రఘువర్మకు పోలైన ఓట్లను లెక్కించారు. ఈ క్రమంలో శ్రీనివాసులునాయుడుకు 12,305 ఓట్లు వచ్చాయి. దాంతో శ్రీనివాసులునాయుడు విజయం సాధించినట్లు అధికారులు ప్రకటించారు.

మూడోసారి ఎమ్మెల్సీ..

గాదె శ్రీనివాసులునాయుడు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం ఇది మూడోసారి. విజయనగరం జిల్లాకు చెందిన గాదె అదే ప్రాంతంలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. 2007లో శాసన మండలిని పునరుద్ధరించిన తరువాత ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన శ్రీనివాసులు నాయుడు తొలిసారి విజయం సాధించి శాసనమండలిలో అడుగుపెట్టారు. ఆ తరువాత 2013లో మరోసారి పోటీ చేసి విజయం సాధించిన ఆయన... 2019లో జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో మరోసారి పోటీ చేసి విజయం సాధించారు. మొత్తంగా నాలుగుసార్లు పోటీ చేసిన ఆయన మూడుసార్లు ఎమ్మెల్సీగా విజయం సాధించారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

● డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతి


వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతి

కొమరాడ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతి అన్నారు. కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా రోగులు పొందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పీహెచ్‌సీ రికార్డులను పరిశీలించారు. అనంతరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో అరుణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

భామిని, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆదర్శ పాఠశాలలో దృష్టి లోపం ఉన్న 42మంది విద్యార్థులకు సోమవారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్.సుకుమార్ మాట్లాడారు. గతంలో పాఠశాలలో కంటి పరీక్షలు నిర్వహించారని, అందులో దృష్టిలోపం ఉన్న 42 మందిని గుర్తించి సోమవారం ఆప్తాలమిక్ అధికారి కృష్ణారావు ఆధ్వర్యంలో కళ్లద్దాలు అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బత్తిలి ఏఎస్ఐ కె.కాంతారావు ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.విజయనిర్మల పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు.

కోటదుర్గమ్మ ఆదాయం రూ.12.30 లక్షలు

పాలకొండ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోటదుర్గమ్మ అమ్మవారి ఆలయంలోని హుండీలను సోమవారం తెరిచి లెక్కించారు. హుండీల ద్వారా రూ.12లక్షల 30వేల 460 ఆదాయం వచ్చినట్టు ఆలయ అధికారులు తెలిపారు. హుండీలను జిల్లా దేవాదాయశాఖ కార్యాలయం జూనియర్ సహాయకులు వై.ఇందిరమ్మ పర్యవేక్షణలో లెక్కించారు. గత ఏడాది డిసెంబరు 4వ తేదీ నుంచి ఈ ఏడాది మార్చి 3 వరకు హుండీలను తెరిచి లెక్కించారు. ఈ లెక్కింపులో ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏపీజీవీబీ బ్యాంకు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వన్యప్రాణి సంరక్షణ అందరి బాధ్యత

పాలకొండ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): వన్యప్రాణి సంరక్షణ అందరి బాధ్యత అని ఎఫ్ఆర్‌వో కె.రామారావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.జయమణి అన్నారు. కళాశాలలో వృక్షశాస్త్ర, జంతుశాస్త్ర విభాగాలు, ఎన్ఎస్ఎస్-1, 2 కళాశాల ఐక్యూఏసీ, అటవీశాఖ పాలకొండ రేంజ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ వన్యప్రాణి సంరక్షణా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ జీవ సంపదను రక్షించుకొనే ప్రయత్నం చేయాలన్నారు. అటవీ శాఖాధికారులు, కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతి వి.జనార్ధనరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పనిచేయని ఆర్వో ప్లాంట్లు

● తాగునీటికి ఇబ్బంది పడుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు
● నెలలు గడుస్తున్నా పట్టించుకోని వైనం

బొబ్బిలి రూరల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శుద్ధి నీరు అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్లు కొన్నిచోట్ల నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. గోపాలరాయుడుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన మినీ ఆర్వో ప్లాంటు గత కొన్ని నెలలుగా పని చేయడం లేదు. దీంతో పాఠశాలలో ఉన్న 36 మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న భోజనం తర్వాత బయట కొళాయి నీరే తాగుతున్నారు. ● ఈ విషయంపై హెచ్ఎం శంకరరావును వివరణ కోరగా.. గత నాలుగైదు నెలలుగా ప్లాంట్ పనిచేయడం లేదని చెప్పారు. మెకానిక్‌కి చెప్పామని, ఆయన రాగానే ప్లాంట్ వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు. ● నారసింహుని ఎంపీపీ పాఠశాలలో ఏర్పాటుచేసిన మినీ ఆర్వో ప్లాంటు గత కొన్ని రోజులుగా పనిచేయడం లేదు. దీంతో ఈ పాఠశాలలో ఉన్న 26 మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇంటి నుంచి తీసుకువస్తున్న నీరు చాలడం లేదని వాపోతున్నారు. ● ఈ విషయంపై హెచ్ఎం సత్యనారాయణశర్మని వివరణ కోరగా.. గత కొద్ది నెలలుగా ప్లాంట్ పనిచేయడం లేదని, మెకానిక్‌కి చెప్పాం గానీ రావడం లేదని, రాగానే ప్లాంట్ వినియోగంలోకి తీసుకు వస్తామన్నారు.



నారసింహునిపేట, గోపాలరాయుడుపేట పాఠశాలల్లో నిరుపయోగంగా దర్శనమిస్తున్న మినీ ఆర్వో ప్లాంట్లు

సైన్స్‌పై అవగాహన పెంపొందించాలి

● డీఈవో తిరుపతినాయుడు
● ఉల్లిభద్రలో జిల్లా స్థాయి పోటీల నిర్వహణ

గరుగుబిల్లి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైన్స్‌పై ప్రత్యేక అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు దృష్టి సారించాలని డీఈవో నల్ల తిరుపతినాయుడు సూచించారు. సైన్స్ దినోత్సవంలో భాగంగా ఉల్లిభద్ర జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్విజ్, సెమినార్, చిత్రలేఖనం తదితర పోటీల్లో ప్రతిభకనబర్చిన 24 మందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా అభియాన్ ఏపీసీ ఆర్.తేజేశ్వరరావు, జిల్లా ఉప విద్యాశాఖాధికారి రాజ్‌కుమార్, మండల విద్యాశాఖాధికారి దత్తి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ విజేత శ్రీనిధి

కురుపాం: సైన్స్ డే ఉత్సవాల్లో భాగంగా ఉల్లిభద్ర జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన సెమినార్ పోటీల్లో కురుపాం ఆదర్శ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని నెల్లి శ్రీనిధి మొదటి స్థానం సాధించింది. విద్యార్థినిని ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

ద్వితీయ స్థానంలో హైమ

మక్కువ: ఉల్లిభద్రలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ పోటీల్లో ములక్కాయవలస ఆదర్శ పాఠశాల విద్యార్థిని సీహెచ్ హైమ రెండో ర్యాంకు సాధించింది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్.స్వర్ణలత విద్యార్థినికి అభినందనలు తెలిపారు.


గరుగుబిల్లి: విజేతలతో డీఈవో తిరుపతినాయుడు

నిలిచిన గూడ్స్

● పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం


బొబ్బిలి రైల్వేస్టేషన్‌లో నిలిచిపోయిన డీఎంయూ రైలు

బొబ్బిలి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి- డొంకినవలస రైలు మార్గంలో సోమవారం సాంకేతిక సమస్య ఏర్పడడంతో ఓ గూడ్స్ నిలిచిపోయింది. దీంతో రాయపూర్ నుంచి విశాఖ వెళ్లే మార్గంలో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బొబ్బిలి రైల్వేస్టేషన్‌లో డీఎంయూ రైలు సుమారు రెండు గంటలపాటు నిలిచిపోయింది. దాని వెనుక విజయవాడ-రాయపూర్ ప్యాసింజరు రైలుతో పాటు మరికొన్ని రైళ్లకు అంతరాయం ఏర్పడింది. రైల్వే అధికారులు వెంటనే స్పందించి విజయనగరం నుంచి మరో రైలు ఇంజన్‌ను తెప్పించి సమస్యను పరిష్కరించారు.

ఆధ్యాత్మికతను అలవరచుకోవాలి

పార్వతీపురంటౌన్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక మార్గమే జీవన మార్గం కావాలని ఓం శాంతి మందిర నిర్వాహకురాలు బ్రహ్మకుమారీ జ్ఞాన రత్నం అన్నారు. సోమవారం స్థానిక కర్షక మహర్షి మార్గ్‌లో గల ఓం శాంతి మందిరంలో శివరాత్రి మహోత్సవాల ముగింపును పురస్కరించుకుని హిందూ ధర్మ రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వేదపండితులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భక్తి మార్గంలో ప్రయాణించాలన్నారు.

క్రాస్ ప్రోగ్రాం ప్రారంభం

బలిజిపేట, మార్చి 3(ఆంధ్రజ్యోతి): వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు క్రాస్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని ఎంపీపీ గుడివాడ నాగమణి తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో క్రాస్‌ప్రోగ్రాం వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 24 పంచాయతీల పరిధిలో ఉన్న బోరుబావులకు మరమ్మతులు చేపడుతున్నామని చెప్పారు. గ్రామాల్లో ఎక్కడైనా బోర్లు మరమ్మతులకు గురైతే స్థానిక సచివాలయంలో ఫిర్యాదు చేస్తే సత్వరమే బాగు చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అలజంగి రవికుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో నగేష్, ఈవోపీఆర్డీ పుష్పారావు పాల్గొన్నారు.

వ్యాధి లక్షణాలను సకాలంలో గుర్తించాలి


సిబ్బందికి సూచనలిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులు జగన్మోహనరావు, రఘుకుమార్

కొమరాడ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో వ్యాధి లక్షణాలు సకాలంలో గుర్తించడంపై దృష్టి సారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు టి.జగన్మోహనరావు, పీఎల్ రఘుకుమార్‌లు వైద్య సిబ్బందికి సూచించారు. సోమవారం గుణానుపురం గ్రామంలో హెల్త్ అండ్ వెల్‌నెస్ కేంద్రంలో నిర్వహించిన ఎఫ్‌డీపీ కార్యక్రమాన్ని వీరు తనిఖీ చేశారు. అక్కడ వైద్య సేవలు వినియోగించుకుంటున్న గ్రామస్థులతో మాట్లాడి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. గర్భిణులకు సంబంధించి ఎంసీపీ కార్డులు పరిశీలించారు. హైరిస్క్ గర్భిణుల ఆరోగ్యాన్ని తరచూ పర్యవేక్షించాలన్నారు. ఆశా, సీహెచ్‌డబ్ల్యూలు ఎప్పటికప్పుడు గృహ సందర్శనలు చేసి దీర్ఘకాలిక రోగులు, గర్భిణులు, బాలింతలు వారికి నిర్దేశించిన ప్రకారం మందులు ఇవ్వాలన్నారు. అనంతరం ఎన్‌సీడీ సర్వేపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు ఎం.శిరీష, సూపర్‌వైజర్ విజయనిర్మల, వైద్య సిబ్బంది వర్షిణి, శ్రావణి, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పనులు చేయాలి

రామభద్రపురం, మార్చి 3(ఆంధ్రజ్యోతి): కొలతల ప్రకారం ఉపాధి పనులు చేయాలని ఏపీడీ రమామణి సూచించారు. మండల పరిధిలోని మామిడివలస, తారాపురం, బూసాయవలస గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఆమె సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె వేతనదారులతో మాట్లాడారు. మండలంలో ఈ ఏడాది 220 ఫారంపాండ్స్ నిర్మాణాలు లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటివరకు 62 గ్రౌండింగ్ అయ్యాయని, మిగతావి నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. 236 సోక్ పిట్స్ నిర్మాణాలకు 50 పూర్తిచేశారని, మిగతావి పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా లేబర్ శాతం పెంచాలని, 4,500 మంది లేబర్ ప్రతిరోజూ పనులకు రావాల్సి ఉండగా 3,600 మంది రావడంపై అధికారులను ప్రశ్నించారు. గోకులాల నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గొలగాని త్రినాథరావు, ఈసీ సత్యనారాయణ, టీఏలు పాల్గొన్నారు. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి పనులు వేగవంతం చేయాలని సూచించారు.

మరమ్మతులకు గురై.. నిలిచిన ఆర్టీసీ బస్సు

పార్వతీపురంటౌన్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): కూనేరు నుంచి పార్వతీపురం వస్తున్న ఆర్టీసీ బస్సు సోమవారం సాయంత్రం ప్రధాన రహదారిలో పాతబస్టాండ్ కూడలి దాటిన తర్వాత మరమ్మతులకు గురై నిలిచిపోయింది. దీంతో ఆ బస్సులో పయనిస్తున్న ప్రయాణికులు తమ గమ్య స్థానాలను చేరేందుకు ఆటోలను ఆశ్రయించారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పాతబస్టాండ్ నుంచి ప్రధాన రహదారి మీదుగా వెళ్లే పాదచారులు, వాహనచోదకులకు ఇబ్బందులు తప్పలేదు. ఈ విషయమై ఆర్టీసీ డీఎం దుర్గాదేవిని వివరణ కోరగా ఆర్టీసీ బస్సుకు సంబంధించి ఇంజన్‌లో వచ్చిన సాంకేతిక లోపాల వల్ల ఆగిపోయిందని చెప్పారు.


ప్రధాన రహదారిలో ఆగిన ఆర్టీసీ బస్సు

మహిళలే మహారాణులు

పార్వతీపురంటౌన్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): మహిళలే మహారాణులని ఏఎస్పీ అంకిత సురాన అన్నారు. సోమవారం మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ టి.కనకదుర్గ, పార్వతీపురం, కురుపాం, భద్రగిరి ఐసీడీఎస్ పీవోలు శ్రీనివాసరావు, విజయగౌరి, రాజ్యలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణాధికారి ఎ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ● బొబ్బిలి రూరల్: సహనానికి ప్రతిరూపం మహిళ అని ఐసీడీఎస్ పీవో విజయలక్ష్మి అన్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పక్కి గ్రామంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు.● బొబ్బిలి: మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బొబ్బిలి పట్టణ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి జాగాన విజయలక్ష్మి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం స్థానిక తారకరామా కాలనీ, స్వామి వారివీధి, 17, 19, 26 వార్డులకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయా వార్డుల మహిళలతో మొక్కలు నాటించారు. కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు.


ర్యాలీ ప్రారంభిస్తున్న ఏఎస్పీ అకింత సురాన


బొబ్బిలి రూరల్: కొవ్వొత్తుల ప్రదర్శన

శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

సాలూరు రూరల్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధనకు ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని జీసీసీ పార్వతీపురం డివిజనల్ మేనేజర్, తోణాం గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రత్యేకాధికారి ఉరిటి మహేంద్రకుమార్ పిలుపునిచ్చారు. ఆయన తోణాం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను రుచి చూసి పరిశీలించారు. హెచ్ఎం సింహాచలం, వార్డెన్, ఇతర ఉపాధ్యాయులతో పదో తరగతి పరీక్షలు, విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర అంశాలపై సమీక్షించారు.


ఆహార పదార్థాలు రుచి చూస్తున్న మహేంద్రకుమార్

ప్రకృతి సాగుపై దృష్టి సారించాలి

గరుగుబిల్లి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రకృతి సాగు విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజరు పి.షణ్ముఖరాజు కోరారు. సోమవారం తోటపల్లి జట్టు ట్రస్ట్ నూతన కార్యాలయంలో పలు మండలాలకు చెందిన 120 మంది ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు శిక్షణ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఖరీఫ్‌లో సాగుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

రాయగడలో గ్రీవెన్స్

ఒడిశా

రాయగడ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ సమావేశ హాలులో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. అదనపు కలెక్టర్ నిహార్‌రంజన్ కహర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 61 మంది అర్జీదారుల తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వీటిని పరిశీలించిన అదనపు కలెక్టర్.. పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ స్వాతి ఎస్.కుమార్, జిల్లా కేంద్రాసుపత్రి ముఖ్య వైద్యాధికారి లాల్ మోహన్ రౌత్రాయ్, జడ్పీ కార్యనిర్వాహణాధికారి అక్షయ్‌కుమార్ ఖెముండు, సబ్ కలెక్టర్ రమేష్ జెనా, ఐటీడీఏ సంస్థ అధికారి చంద్రకాంత్ మాఝి, బీడీవో సుజిత్ కుమార్ మిశ్రా పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

గుండెపోటుతో హెచ్ఎం మృతి

మక్కువ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్ఎస్ పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న తాడంగి ప్రకాశందొర(52) సోమవారం గుండెపోటుతో మృతిచెందారు. బొబ్బిలిలోని గాంధీ జంక్షన్ సమీపంలో నివాసం ఉంటున్న ఈయనకు ఆదివారం రాత్రి 12-30 గంటల సమయంలో అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు బొబ్బిలి ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా సోమవారం తెల్లవారు జామున మృతి చెందారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. ప్రకాశందొర స్వగ్రామం కొమరాడ మండలం, కుమ్మరిగుంట.

గురుకులాల్లో ప్రవేశాలకు పిలుపు

సీతంపేట రూరల్, మార్చి3(ఆంధ్రజ్యోతి): సీతంపేట ఐటీడీఏ పరిధిలోని గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి పీవో యశ్వంత్ కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట గిరిజన సంక్షేమ బాలురు, బాలికలు, పెద్దమడి బాలురు గురుకుల పాఠశాలల్లో 5, 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీలున్నాయన్నారు. ఆంగ్ల మాధ్యమంలో బ్యాక్‌లాగ్ సీట్లకు అర్హులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్‌లో మాత్రమే అప్లయ్ చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షల్లో వచ్చే మార్కులు ఆధారంగా సీట్లు కేటాయింపు జరుగుతుందని తెలిపారు.

జల వనరుల పథకాలపై సమీక్ష

పార్వతీపురం, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ శ్యాంప్రసాద్ సోమవారం జల వనరుల పథకాలపై ఆయా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జలవనరుల అభివృద్ధికి ప్రతిపాదనలను ఆ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర ప్రణాళికలు రచించాలన్నారు. చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యామ్‌లకు ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. సోలార్ ప్లాంట్, కార్తీక వనాల ఏర్పాటుకు భూములను గుర్తించాలని సూచించారు. తోటపల్లి వెంగళరాయపురం వద్ద సాగర్ పార్కుల ఏర్పాటుకు అంచనాలను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

పార్వతీపురం రూరల్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదమరికి పంచాయతీ పరిధిలో ఉన్న చినమరికి గ్రామంలో గల మలుపు వద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గరుగుబిల్లి మండలం మరిపెంట గ్రామానికి చెందిన గంట శంకరరావు తన ద్విచక్ర వాహనంపై పెదమరికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో ఆయన కింద పడి గాయాల పాలయ్యాడు. శంకరరావును జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

పూరిల్లు దగ్ధంపై విచారణ

వీరఘట్టం, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దుర్గగుడి పక్కన శనివారం రాత్రి ధర్మవరపు పార్వతి పూరిల్లు అగ్ని ప్రమాదం కారణంగా కాలిపోయింది. దీనిపై ఆర్ఐ లక్ష్మణ్‌నాయుడు సోమవారం విచారణ చేపట్టారు. అగ్ని ప్రమాదంలో మొత్తం లక్షా 50 వేల రూపాయలు నష్టం జరిగిందని అంచనా వేశామని, వివరాలను కలెక్టర్‌కు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మణ్‌నాయుడు, వీఆర్వోలు దుర్గారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

భామిని, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ప్రతి రైతూ తమ భూ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.సింహాచలం అన్నారు. నులకజోడు గ్రామంలో సోమవారం ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ వివరాలు నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

నేడు రేగాలమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

గరుగుబిల్లి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): గిజబ గ్రామంలో నూతనంగా నిర్మించిన రేగాలమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించనున్నారు. సోమవారం సాయంత్రం నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.